


# పిడికిట్లో నీళ్ళు

కాటూరి రవీంద్ర - త్రివిక్రమ్

మీరెప్పుడయినా మా 'సూర్యతేజ'ని చూశారా?

బహుశః చూసి ఉండరు. ఎందుకంటే- వాడు అంత తేలిగ్గా అందరికీ కనిపించడు. అక్కడిదాకా దేనికి?

నేను గత ఆరేళ్ళుగా వాడికోసం వెతకని చోటంటూలేదు. నాది అందులో "మెడికల్ రిప్రజెంటెటివ్! ఉద్యోగం గనక, చాలా సునాయాసంగా వాడిని వెతికే కార్యక్రమం సాగించాను. కానీ, ఫలం దక్కింది కాదు.

ఇదుగో... ఇదే నేను చెయ్యబోయే చివరి ప్రయత్నం. ఏ రికాడాసరే! లేకపోతే, వాడి పేరు నా స్మృతిలోంచి చెరిపేసి, నాకలాంటి పేరుగల వ్యక్తితో పరిచయం లేదనుకుని, యీ అన్వేషణ వేదనకి 'ఫుల్‌స్టాప్' పెట్ట దలచుకున్నాను.

ఈ ప్రయత్నానికయినా, మా రామారావు చెప్పిన చిన్న "క్లూ" కారణం! సూర్యతేజ "బషీర్‌బాగ్"లో ఒక ప్రభుత్వబ్యాంక్‌లో క్యాషియర్‌గా ఉంటున్నాట్ట.

ఇక ఎక్కడికి తప్పించుకుంటాడు ?!

నేరుగా ఆ బ్యాంకుకి వెళ్ళి, "క్యాష్‌కౌంటర్" ముందు నిలబడ్డాను.

ముక్కుమీద జారిన కళ్ళజోడులోంచి, బాపుగారి కార్టూనులా చూస్తున్న వ్యక్తిని, అందగాళ్ళలో అందగాడైన మా సూర్యతేజగా అనుకో బుద్ధికాలేదు.

"మీ టోకెన్ నెంబరెంత?" బాపూగారి కార్టూన్ ప్రశ్నించింది.

"సూర్యతేజ మీ బ్యాంకులో పనిచేస్తున్నాడా?" అసహనంగా అడిగేశాను. కౌర్టూన్ గారు నవ్వేశారు.

"సూర్యతేజ గురించి అడగాల్సింది నన్నుకాదు; అమ్మాయిల్ని! సో— మీరు, మీకు నచ్చిన అమ్మాయిని ఆ పేరడగండి. సమాధానం దొరుకుతుంది...." అన్నాడు టూత్‌బ్రష్ అడ్వర్టయిజ్‌మెంటు పోజిచ్చి.

"థాంక్స్" చెప్పానిపించక, అలాగే అమ్మాయిల్ని వెతుక్కుంటూ వెళ్ళాను. విశాలమైన ఆ బ్యాంకులో మడత నలగని చీరల్లాంటి అమ్మాయిలు చాలామంది పని చేస్తున్నారు అయితే, అందరూ గడియారం కన్నా బిజీగా ఉన్నారు. ఓ క్షణం — వాళ్ళని చూసి, గడియారం బిజీగా ఉందో, లేక గడియారాన్ని చూసి వాళ్ళు బిజీగా ఉన్నారో అర్థం కాలేదు.

సీరియస్‌గా అంకెలు కూడుతున్న అమ్మాయి ఎదురుగా నిలబడి, ఆ అమ్మాయి కూడికంతపేపూ, నేను కూడి, ఆమె తలెత్తి "యస్" అనగానే ఉలిక్కిపడ్డాను.

"సూర్యతేజని కలవాలి ..." స్విచ్ వేసినట్లు చెప్పాను.

ఆమె నవ్వింది. ఆ నవ్వు ఆమెలాగనే అందంగా ఉంది.

"అటు నాలుగో టేబుల్ దగ్గర విశాల అని ఉంటుంది వెళ్ళి అడగండి...." అంటూ విశాలకేసి వేలితో చూపించింది. బాణంలా వెళ్ళి ఆ టేబుల్ముందు నిలబడి "సూర్యతేజ కావాలి" అన్నాను. పేరుకి తగ్గట్టే విశాలంగా ఉన్న కళ్ళతో ఆశ్చర్యంగా చూసి "ఎందుకు?" అంది.

"వాడు నా బాల్య స్నేహితుడు గనక"

"ఐసీ!" రిలీఫ్‌గా నిట్టూర్చింది. (ఎందుకో ఆమెకే తెలియాలి)

"అటు చూడండి టెలిఫోనులో మాట్లాడుతున్న నీలం చీర అమ్మాయి కనిపిస్తోందా? ఆ అమ్మాయి అరుణ. వెళ్ళి, నేను పంపానని చెప్పి, తేజ గురించి అడగండి...." అంది, బిజీగా మళ్ళీ అంకెలు లెక్క పెట్టుకుంటూ ఉండిపోయింది.

విధిలేక, టెలిఫోన్ — నీలం చీర — అరుణ కేసి నడిచాను.

మనసులో "సూరిగాణ్ణి" తెగ తిట్టుకున్నాను.

"ఒరే సూరీ! చదువుకునే రోజుల్లో నేవుల పిల్లిలా పిరికి వెధవ్విగా పేరుపొందిన ఆడపిల్లలకి ఆమడదూరం పారిపోయేనాడివి. ఇప్పుడీ శృంగార చక్రవర్తి గిరీ ఏమిటి? నేవుల పిల్లి గారడీలాగా అడవి పిల్లి అయిపోయిందేమిటి కొంపదీసి!' అనుకున్నాను.

ఎవరికైనా ఒకరిద్దరు ఆడ స్నేహాలుంటాయి.

కానీ, వీడి దుంపతెయ్య — వీడికి లేని ఆడ స్నేహం కనుపించటం లేదు. పైగా ప్రతివాళ్ళూ అనుగో ఆ అరుణ దగ్గరికి వెళ్ళండనో, ఈ కరుణని అడగండనో రిఫరెన్సులు. ఏ ఫకీరు బాబాదగ్గరన్నా వశీకరణయంత్రం కొట్టేశాడేమో వెధవ....

నేను వెళ్ళేసరికి అరుణ టెలిఫోనుసంభాషణ ఇంకా పూర్తికాలేదు. ఎవరితోనో చాలా సరదాగా మాట్లాడుతోంది. రిసీవరులోంచి కమ్మగా వినిపించే గొంతు ఆమెది. ఆ గొంతుని అందాన్ని వూహించుకుంటే, ఆశాభంగం కలగని అందం ఆమెది. "మొత్తానికి సూరిగాడు మంచి కేసులేపట్టా"డని అసూయ పడ్డాను.

ఫోను పెట్టేసి, నాకేసితిరిగి "యస్ ప్లీజ్" అంది నవ్వు చెరగని మొహంతో.

"సూర్యతేజ" అన్నాను అరిగిపోయిన రికార్డులా.

"ప్లీజ్ కమ్ విత్ మీ"—

ముందు ఆమె.

ఆమె నడకలోని అందాలుకొలుస్తు వెనగ్గా నేను.

తన సీటులో కూర్చుని ఎదురుగా ఉన్న కుర్చీకేసి చెయ్యి చూపించింది.

కూర్చున్నాను.

"చెప్పండి" అంది బుగ్గకి చెయ్యి ఆన్చుకుని. సందేహంలేదు—ఆ భంగిమ ఫొటో తీస్తే అద్భుతంగా ఉంటుంది!

"చెప్పేదేముంది? నేనోమాటు తేజని కలవాలి...."

"మీరు ఎవరు? ఎక్కణ్ణుంచి వచ్చారు? ఎందుకతన్ని కలవాలనుకుంటున్నారు? మీకే మవుతాడు? అతన్ని కలవటం చాలా అర్జంటా?—ఇవన్నీ చెప్పండి" "చెప్పండి"ని విడగొట్టింది.

"నేనూ. సూర్యతేజ ప్రాణస్నేహితుణ్ణి. అంతకంటే చెప్పాల్సిందేమీలేదు"


ఆమె సాలోచనగా చూసి "ఐతే ఓ పని చెయ్యండి. క్రింది అంతస్తులో రికార్డు రూమ్ ఉంది. అందులో సువర్చల ఉంటుంది. వెళ్ళి. సూర్యతేజ కోసం వచ్చానని చెప్పండి." అంది.

"ఇదెక్కడి గోలరా భగవంతుడా" గోల పెట్టింది అంతరాత్మ.

సూరిగాడి కోసం రైళ్లూ. మారి వెతికిందానికన్నా ఇలా ఒకో... తిరుగుతూ వాడిసంగతి, దాదాపు ... కుంటూ పోవటం తగని బాధగా ఉంది.

"సరే. విక్రమార్కుడే మనకి ..." అనుకుంటూ, సువర్చల—రికార్డు రూమ్‌కి వెళ్లాను.

ఆ రూమ్‌లో ముందుగా ... గాడ్రెజ్ ర్యాక్‌లు, వాటిలో అందంగా పేర్చిన బండ పుస్తకాలు, ఫైళ్లు కనిపించాయి



కళ్ళతో వెతికితే ముచ్చటగా ముగ్గురమ్మాయిలు కనుపించారు.

వీళ్ళలో సువర్చల ఎవరు?

అడిగేను.

"ఇప్పుడే బయటికి వెళ్ళింది, అలా కుర్చీలో కూర్చోండి" అని ముగ్గురూ మర్యాదలు మొదలెట్టారు. ఒకళ్లు మంచి నీళ్ళడిగితే "థాంక్స్" చెప్పి అందుకున్నాను. ఇంకొకళ్ళు "టీ" అడిగితే "థాంక్స్" చెప్పి వద్దన్నాను (మర్యాదకి టాక్స్ ఎందుకని!) మూడో అమ్మాయి ఓ మూడు కిలోల మ్యాగజీన్లు తెచ్చి పడేసి "చూస్తుండ"మంది.

"సువర్చలగారు జస్ట్ బయటికెళ్ళారా? లేక వూరెళ్ళారా?" అనుమానంగా అడిగాను.

"ఏం?" ముగ్గురూ కోరస్‌గా అడిగారు.

"ఇన్ని పుస్తకాలూ చదివేదాకా కనుపించదేమోనని!"

ఫక్కున నవ్వేశారు జోక్‌కి.

"ఇందులో మీరు చదివినవి వదిలేసి, చదవనివి చూస్తారని పడేశాను—అంది. నిజానికి నేను పత్రికలు పెద్దగా చదవను. జోక్స్ చూడటం తప్ప. కానీ, ఆ క్షణంలోని బాధ, విసుగు జయించటానికి అర్థమయిన చెత్తా చదివెయ్యగలను. అది కూడా రేపు పరీక్షకోసం వెళ్లే విద్యార్థి లాగ. ఈ సంగతి అర్థమయేసరికి గడియారం రెండు సార్లు మ్రోగింది.

"వెళ్దాం పదండి" అన్నారు వాళ్ళు

"సువర్చలగారు?" అన్నాను ప్రశ్నార్థకంగా.

"అక్కడికే, వెళ్దాం పదండి..." ముందు నడిచారు. స్టాఫ్ అంతా వెళ్ళిపోతుంటే, ఆ రోజు శనివారం — సగం రోజే వాళ్ళ బ్యాంకు అని గుర్తొచ్చింది

వాళ్ళు హాయిగా కబుర్లు జోకులు. నవ్వులతో ముందుకి పాదరసం ముద్దల్లాగా జారుతూ వెళ్తుంటే, వెనక నేను శ్రీ మొహం వేసుకు నడుస్తున్నాను.

నా బుర్రనిండా వేలాది ప్రశ్నలు!

అన్నీ మూగనోళ్లతో, ప్రయోజన శూన్యంగా పెనుగులాడుతున్నాయి. ఇంతకీ వీళ్లు నన్ను ఎక్కడికి తీసుకెళ్తున్నారు? సువర్చల వస్తుందని చెప్పి, ఇప్పుడిలా తీసుకెళ్తున్నారేమిటి?

సందేహాల మధ్య "లాల్‌బహదూర్ స్టేడియం"లోకి వెళ్లాను, వాళ్లతో. ఆటల్లేనిరోజు గనక పెద్దగా జనంలేరు.

ఇప్పుడు గమనించాను.

సదరు బ్యాంకు ఉద్యోగినులంతా అటు వైపే వెళ్తున్నారు.

ఏమిటిదంతా?

ఏదైనా కుట్రా? ఛ....ఆడపిల్లలకింత సాహసం కూడానా? ఆలోచనల్లోనే వాళ్లతో బాటు నిర్జనంగా ఉన్నచోటకి జేరాను.

"సువర్చలగారెవరు," అది నా మొదటి ప్రశ్న.

"నేనే"—ఆశ్చర్యంగా చూశాను. నేను మొట్టమొదట సూర్యతేజ గురించి ప్రశ్నించింది ఆ అమ్మాయినే!

"ఏమిటిదంతా? "కోపంగా అడిగాను, నన్ను ఫూల్ చేశారని తెలుసుకుని. "అదే మేమూ అడిగేది. ఎందుకీ నాటకమంతా? సూర్యతేజని ఎక్కడ దాచారో చెబుతారా లేకపోతే మా జబ్బపుష్టి చూస్తారా?"

"వాట్?!" అదిరిపడ్డాను. "సూర్యతేజని దాచటమా? మీకేమైనా మతిపోయిందా? వాడేమైనా వి ఐ పీ.నా దాయటానికి?"

"అదుగో—చూశారచే—ఆరోజు వచ్చిన వాడుకూడ వి.ఐ.పి. బ్రీఫ్‌కేస్‌తో స్టైలుగా నడిపించుకుపోయాడు క్లోజు ఫ్రెండువని...ఇతనూ వి.ఐ.పి అనే అంటున్నాడు....ఏదో లింకు ఉందిక్కడ...."

"ఏయేమిస్టర్! మా తేజని వెనక్కి పంపించెయ్యి. అతన్ని దాచి మీరు మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చెయ్యొద్దు. చెప్పండి. మీ క్కావాలంటే నెలకి తలోకాస్తా డబ్బుచందాలు వేసుకుని పంపిస్తాం"

"ఈ మగాళ్ళకున్న మాయరోగమే ఇది. తమలో ఎవరికైనా ఆడ స్నేహితులు ఎక్కువుంటే అసూయతో మాడి పోతుంటారు."

"చూడు మిస్టర్! మీరనుకుంటున్నట్లు సూర్యతేజ మా అందమైన ప్రియుడూ, జేమ్స్‌బాండ్ నెంబరు సెవెనూ కాదు. మేం మొదట అతన్ని అలాగే భ్రమించాం. కానీ, మా ఊహలన్నీ అబద్ధాలని తెలిపేసరికి మేం అతనికి చాలా రుణపడి పోయాం...."

"మాలో ప్రతి ఒక్కరం ఏదో రూపంగా అతనివల్ల ఉపకారం పొందిన వాళ్ళమే. కొందరికి కుటుంబాలు నిలబెడితే, మిరి కొందరి! సొంత అన్నయ్యకంటే ఎక్కువగా అండగా నిలబడి రక్షణ ఇచ్చి, ప్రతి చిన్న విషయంలోనూ సలహా చెప్పి ఆదుకున్నాడు. అతను కనుపించకపోతే మాకు పిచ్చెత్తి పోతోంది. మా జీవితాలు శూన్యంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా మర్యాదగా చెప్పు. లేకపోతే నిన్ను వెనక్కి వెళ్లనీయం...."

"అసలు నువ్వు ఎవరివో తెలుసుకోవాలనే ఏదో వంకతో ఇంతసేపు ఆపాం. చెప్పు. ఎక్కడున్నాడు తేజ?"

నేను స్పృహ కోల్పోవటానికి సిద్ధంగా ఉన్న దశలో దూరంగా ఎవరిదో కేక వినిపించింది. అందరం అటు చూశాం. "దుర్గ" అన్నారందరూ ఆశ్చర్యంగా. దుర్గతోబాటు సన్నగా ఉన్న మనిషెవరో వస్తూ చేతులూపుతున్నాడు.

"అరే మన తేజలాగా ఉన్నాడే!" అరిచిందో అమ్మాయి.

"అవును తేజే!"

"తేజా, తేజా...." కేకలు, పరుగులు, కోలాహలం, పోయిన మతి తిరిగి వస్తున్నట్లు అనుభూతి కలుగుతోంది నాకు.

వాళ్ళు అతన్ని ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరిచేసి, కాస్త విరామం తర్వాత, నవ్వులమధ్య, నా కథ అతనికి ఏకరువు పెడ్తూ, నా వైపు నడిపించుకొచ్చారు.

అవును—ఇంతమంది మతులు పోగొట్టిన సూర్యతేజ, ఇన్నాళ్లుగా నాక్కనిపించకుండా పోయిన సూరిగాడూ, నా హత్యని చివరి క్షణాల్లో ఆపిన ఆ పద్బాంధవుడూ వీడే—వీడే—వీడే!

ఇద్దరం ఆలింగనం చేసుకుని, ఏడ్చి, నవ్వేశాక, వాడిచ్చిన ముగింపు ఇది—

కలకత్తాలో వాళ్ల బాబాయికి సీరియస్‌గా ఉంటే చూట్టానికి వెళ్లి టైఫాయిడ్‌తో మంచాన పడ్డాట్ట. కొడుకుల్లేని వాళ్ల బాబాయి బాగా భాగ్యవంతుడు కావటంవల్ల తన వ్యాపారం చూసుకోవచ్చులే వెధవబ్యాంకు ఉద్యోగం సంగతి మర్చిపొమ్మని, చివరికి ఆఫీసుకి శెలవుచీటి గాంకూడా ఇవ్వనీయలేదట. వచ్చి లాక్కెళ్తారేమోననే భయంతో! వాళ్ల బాబాయి కబురు చేసింది, హరి అనే ఓ కుర్రాడితోనట అతను వాళ్ల బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌ట ....ఇంతా చేస్తే నీళ్లని పిడికిట్లో బిగించినట్లయింది!

*

జ్యోతి